## భవిత

# దశలే... దిశలను శాసిస్తాయా..?

(గత వారం తరువాయి)

ఖచ్చితంగా పుట్టిన సమయం, తేదీ, సంవత్సరం ఆధారంగా కుండలి నిర్మించాలో... మీకు ఏ గ్రహాలు అనుకూలం, ఏవి అననుకూలం? ఏ దశలు నడుస్తున్నాయి? ఏ ఇబ్బందులు వస్తున్నాయో అంచనా వేసి మీకు పరిహారాలు చెప్పి (అవి జపం, దానం, హోమం, శాంతి, రత్నం... మొదలైనవి) మీరు ఏ దిక్కు ముఖం గల గృహం (అద్దె ఇల్లు/స్వంత ఇల్లు చివరికి హాస్టల్‌లో రూము కూడా) మంచిది అనేది నిర్ధారించి, ఎలాంటి (నవరత్నాల్లో 1 శని, 3 శని, 1 శని) రత్నాలు పెట్టాలో అనే విషయంలో మేం అందించే సూచనల ప్రకారం మీరు నడిస్తే తప్పనిసరిగా ఇబ్బంది అధిగమించగలరు. తూర్పు ముఖమే అయినా అభివృద్ధి లేని అబ్బాయిలు... ఈశాన్యమే అయినా విద్య, వివాహ ఆటంకాలున్న అమ్మాయిలు, ఉత్తర ముఖమే అయినా అగచాట్లు పడుతూ అనేకమంది, పశ్చిమం (ముఖ్యంగా పశ్చిమ ఈశాన్యం) అయినా ఆశించిన ఫలితాన్ని సాధించలేని అనేకులు ముందుగా చెయ్యాల్సింది ఆ ముఖం మీకు ఎంతవరకు మంచిది? అలాగే ఏ ముఖం? ఏ ద్వారం? ఏ రత్నం? ఏ పరిహారం ఇస్తుంది లాంటివన్నీ చూసుకోవాలి.



జ్యోతిష్యం అనేది ఒక గైడ్ లాంటిది. ఏ సమయంలో ఏం చేస్తే మంచిది అని సూచించే టార్చిలైట్ లాంటిది. వాస్తు అనేది జీవితాన్ని సరిగ్గా ప్రణాళిక ప్రకారం నడిపేందుకు, ఆనందమయం చేసుకునే హరివిల్లు. జ్యోతిష్యం+వాస్తు=ఆనందకర జీవనం... అన్నది సత్యం.

పూర్తిగా అన్నీ పరిశీలించి (జ్యోతిషం, వాస్తు) అప్పుడు పరిహార ప్రక్రియల సహాయంతో జీవితాన్ని ఎంతో సంతోషకరంగా చేసుకోవాలి!

పెన్సిలిన్ మంచి మందే అయినా అందరికీ పడదు. అలానే వాస్తులో కూడా దిక్కులు (తూర్పు, ఈశాన్యం...) అందరికీ తూర్పే అనే భావం, అందరికీ శుక్ర, గురుదశలే అమోఘం... ఎవరికైనా 'నవరత్నాలే' మంచివి అనే ఉద్దేశ్యం సరికానే కాదు. ఏలిననాటి శని అని నీలం ఎవరు పడితే వారు ధరిస్తే మంచిదా? (ఉదా: మేషలగ్నం, శని, ఏలిననాటి శని 'నీలం' ధరిస్తే?) అనే విషయం ఆలోచించండి.

జీవితాన్ని చిన్నచిన్న పరిష్కారాలతో, పరిహార ప్రక్రియలతో, సక్రమమైన వాస్తుతో ఆహ్లాదకరమైన జీవితాన్ని ఆహ్వానించండి.


**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.ఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

**జ్యోతిష్య వాస్తు పండితురాలు**

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




ప్రతి వ్యక్తికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఒకే రోజున పుట్టిన అందరికీ ఒకే రత్నం పనికిరాదు. న్యూమరాలజీ ప్రకారం నా నెంబర్ 6 కనుక డైమండ్, నెంబర్ 3 కనుక పుష్యరాగం ధరిస్తాను అనటం సరికాదు. ఉదాహరణకి 20-6-1965న పుట్టిన వ్యక్తులు నలుగురు ఉండొచ్చు. వివిధ సమయాల్లో అందరికీ ఒకటే చెప్పటం సరికాదు కదా? ఆరోజు రాత్రి పుట్టిన వారికి ఒక రత్నం చెపితే, సాయంత్రం పుట్టినవారికి మరొకటి చెప్తాము. అంతేకానీ అందరికీ ఒకటే చెప్పటం తప్పు.

మరి కొందరు... మాది మిధునరాశి, మేము 'పచ్చ' ధరిస్తాము. మాది వృశ్చికరాశి, వైఢూర్యం/పిల్లికన్ను రాయి సరిపోతాయి అని భావించటం కూడా తప్పే. ఇలా చేయకూడదు. వారఫలం వేరు, రత్నధారణ వేరు. దిన, వార, మాస ఫలితాలు అందరికీ కలిపి చెప్తాము. (ఒకటే నక్షత్రం, రాసులలో ఎన్నో లక్షలమంది పుట్టవచ్చు కానీ... ఒకే సమయంలో పుట్టకపోవచ్చుగా? అందుకని రాశి ఫలితాలు అందరూ చూసుకున్నా... రత్నాలు అందరూ ఒకేలా ధరించరాదు)

అంటే ఒకటో తారీఖున జన్మించినంత మాత్రాన (24 గంటల్లో 12 లగ్నాలు తిరుగుతాయి) ఆ 24 గంటల్లో ఎప్పుడు పుట్టినా ఒకటే రత్నం ధరించటం తప్పు. అలాగే 1 అయితే కెంపు, 2 ముత్యం అని కూడా నిర్ధారణ సరిపోదు... 'సమయం' చాలా చాలా ముఖ్యంగా చూసుకుంటాము.

నక్షత్రం ప్రకారం కూడా సరికాదు. నాది 'రేవతి' అయితే పచ్చ, ఏలిననాటి శని అయితే 'నీలం' అని అనుకోవడం సరికాదు. నక్షత్రం 4 పాదాలు... 24 గం॥ ఉంటుంది. దీని ఆధారంగా లగ్నాన్ని పెట్టాలి, కనుక అదీ సరికాదు.

ఇలాంటి సందేహాలపై పాఠకుల నుండి అశేషంగా వస్తున్న స్పందన చూసిన పిమ్మట 'సూర్య' ఆదివారం లో 'భవిత' శీర్షిక ద్వారా ఈడుపుగంటి పద్మజారాణిగారి తో సమాధానాలు ఇప్పించదలచాము. కావున ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోగలరు. మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..........................................................

పుట్టిన తేదీ : ..........................................................

పుట్టిన సమయం : ..........................................................

పుట్టిన వూరు (మండలం) : ............................................

ప్రశ్న : ..........................................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...


**'భవిత'**

**'సూర్య' ఆదివారం**

*సూర్య ఆదివారం, సూర్యసౌధ,*
*ప్లాట్ నెం: 22,*
*రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్,*
*హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com